# మెదక్ నుంచి రఘునందన్ రావు అందువల్లే గెలిచారు



- ఎవరైనా ముఖ్యమంత్రిని విమర్శిస్తే... తాను ప్రధానమంత్రిని విమర్శిస్తానన్న జగ్గారెడ్డి
- కేసీఆర్, హరీశ్ రావు మౌనం వల్లే రఘునందన్ రావు గెలిచారని వ్యాఖ్య
- కేటీఆర్‌వి సినిమా డైలాగులు అని ఎద్దేవా

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలపై

-మిగతా 2లో


# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

బుధవారం | 7 మే 2025 | పేజీలు 8


# సర్వే నెంబర్.354లో.. హైడ్రా - రెవెన్యూ కూల్చివేతలు

## గాజులరామారంలో రాజీవ్ స్వగృహకి కేటాయించిన 15-30 ఎకరాలు..







- కుత్బుల్లాపూర్ గాజులరామారం లాల్‌సాబ్ గూడా విలేజ్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని ఈ నెల 1వ తేదీన సందర్శించిన "హైడ్రా" బృందం..
- మంగళవారం హైడ్రా- రెవెన్యూ అధికారుల సమన్వయంతో కూల్చివేతలు..
- కేఎల్ యూనివర్సిటీ ఆక్రమణలో 5-20 ఎకరాలు, మరికొంత ఇతరుల ఆక్రమణ..
- మంగళవారం రాత్రి వరకు కూల్చివేతలు కొనసాగాయన్న డిప్యూటీ తహశీల్దార్..
- మరుసటి రోజు బుధవారం అధికారుల పర్యవేక్షణలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు..
- ఆక్రమణకి గురైన ప్రభుత్వ భూమిని 2008 లోనే రాజీవ్ స్వగృహకి కేటాయింపు..
- సర్వే నెం.354లో మొత్త ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు..
- అత్యంత ఖరీదైన ఈ ప్రభుత్వ భూమి మియాపూర్ హైవేకి సమీపంలో..
- రెవెన్యూ రికార్డుల్లో ప్రభుత్వ భూమిగా ఉన్నప్పటికీ.. ఆక్రమణ దారుల గుప్పిట్లో..
- 2001-2002లో అవినీతి అధికారుల చేతివాటంతో పట్టా భూమిగా చేర్చిన వైనం..
- అప్పట్లో ఓ ఆర్డీవో సంబంధిత సర్వే నెం.354 ప్రభుత్వ భూమిగా ఉందని విచారణ..
- తప్పుడు అధికారుల పనిగా గుర్తించి రికార్డుల్లో మళ్ళీ ప్రభుత్వ భూమిగా నమోదు.



గాజులరామారం సర్వే నెం.354 ప్రభుత్వ భూమి ఆక్రమణలపై కూల్చివేతలు..

-2లో

2008 లోనే రాజీవ్ స్వగృహకి కేటాయించి, గజానికి కొంత ధరను నిర్ణయించిన, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం.. జీవో ఎంఎస్ నెం.318 ప్రకారం గాజులరామారం సర్వే నెంబర్:354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాలు రాజీవ్ స్వగృహకి కేటాయించినట్లు రెవెన్యూ రికార్డుల్లో ఆధారాలు ఉన్నాయి.. అయినప్పటికీ కొందరు అధికారులు అవగాహన లేమితో, అవినీతికి పాల్పడి 2001-2002లో పట్టా భూమిగా చేర్చడం విశేషం.. విషయాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్ళడంతో ఈనెల 1న హైడ్రా బృందం సర్వే నెం.354 ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి పరిశీలించారు.. మంగళవారం హైడ్రా-రెవెన్యూ అధికారుల సమన్వయంతో కూల్చివేతలు చేశారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 6:

# యువతకు స్వయం ఉపాధే లక్ష్యంగా.. రాజీవ్ యువ వికాస పథకం..

## సంక్షేమశాఖ, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలతో కలెక్టర్ గౌతమ్ సమీక్ష..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వకాస పథకంపై కలెక్టర్ సమావేశం..
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరేలా దరఖాస్తులు పరిశీలించాలి..
- అర్హత కలిగిన దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని ఆదేశం..
- ఆన్‌లైన్‌లో చేయని అవసరమైన సర్టిఫికెట్లు అభ్యర్థులకి ఫోన్‌లు చేసి తెప్పించుకోండి..

-3 లో

# కుటుంబ పెద్దే నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏమిటి..

- ఈయన పోతే చెప్పులు ఎత్తుకుపోయేవాడిలా చూస్తున్నారట: రేవంత్ పై బండి సంజయ్ సెటైర్
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్న రేవంత్ రెడ్డి
- రాష్ట్రానికి రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందనే విషయం కాంగ్రెస్ కు ముందే తెలుసని వ్యాఖ్య

-4 లో



# సర్వే నెంబర్.354లో.. హైడ్రా-రెవెన్యూ కూల్చివేతలు..





కూల్చివేతలు పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని..
సందర్శించిన "హైడ్రా"
సంబంధిత ప్రభుత్వ భూమిని 2008 లోనే రాజీవ్ స్వగృహకి కేటాయింపు..


పెన్ పవర్
తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP
సర్వే నెం.354 ప్రభుత్వ భూమిని.. సందర్శించిన "హైడ్రా"..

## రెవెన్యూ-హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు..

**భూ కబ్జాదారులు కొన్నేండ్లుగా దర్జాగా అనుభవిస్తున్న సర్వే నెం.354 ప్రభుత్వ భూమి 15-30 ఎకరాల ఆక్రమణలను, రెవెన్యూ, హైడ్రా అధికారుల సమన్వయంతో మంగళవారం కూల్చివేతలు చేపట్టినట్లు కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున్ రావు అన్నారు.. మంగళవారం ఉదయం నుండి కూల్చివేతలు ప్రారంభించామని, ప్రహరీగోడ నిర్మాణం పెద్దగా ఉండటంతో బుధవారం కూడా చర్యలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.. కూల్చివేతల అనంతరం ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు మల్లికార్జున్ పేర్కొన్నారు..**




- మొదటి పేజి తరువాయి

ఎట్టకేలకు ఏళ్ళతరబడి ఆక్రమణ లో ఉన్న ప్రభుత్వ భూమికి, కబ్జాదారుల నుండి విముక్తి కలిగింది.. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడాలనే దృఢ సకల్పంతో, హైడ్రా కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళిన వారం రోజుల్లోనే గాజులరామారం సర్వే నెంబర్ 354 ప్రభుత్వ భూమి 15-30 ఎకారాల ఆక్రమణపై కొరడా ఝుళిపించి కాపాడటంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. వివారాల్లోకి వెళ్ళితే.. అటు అసైనీలు కా దు..! ఇటు లావణ్య పట్టా దారులు అంతకంటే కాదు..! సంబంధిత భూమిని రాజీవ్ స్వగృహకి మాత్రమే 2008లోనే కేటాయించినట్లు రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి..! మరోవైపు తాము 1968 లోనే అసైనీల నుండి కొనుగోలు చేసినట్లు కబ్జాదారులు బుకాయించడం గమనార్హం.. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మాత్రం సంబంధిత 15-30 ఎకరాల భూమిని అసైనీలకు గాని, లావణ్య పట్టా దారులకు గాని కేటాయించ లేదని కుత్బుల్లాపూర్ డిప్యూటీ తహశీల్దార్ స్పష్టతను ఇచ్చారు..

# మెదక్ నుంచి రఘునందన్ రావు అందువల్లే గెలిచారు

- మొదటి పేజి తరువాయి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇరువురు నేతలపైనా ఘాటు విమర్శలు చేశారు.బీజేపీ ఎంపీ రఘునందన్ రావు రాజకీయంగా చాలా చిన్న వ్యక్తి అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్, హరీశ్ రావు మౌనంగా ఉండటం వల్లే, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గెలవకూడదనే వారి వ్యూహం కారణంగానే రఘునందన్ రావు మెదక్‌లో ఎంపీగా గెలిచారని అన్నారు. "మీరు మా ముఖ్యమంత్రిని విమర్శించకుంటే, నేను మీ ప్రధానమంత్రిని ఏమీ అనను" అంటూ రఘునందన్ రావుకు ఆయన అల్టిమేటం జారీ చేశారు.నల్లధనాన్ని ప్రజలకు పంచుతానన్న ప్రధాని మోదీ హామీ ఏమైందని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల సంగతేమిటని రఘునందన్‌ను ప్రశ్నించారు. ప్రధాని మోదీని 'మోసగాళ్లకు మోసగాడు' అంటే బీజేపీ నేతలు బాధపడరా అని ప్రశ్నించారు. కాబట్టి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దని అన్నారు. తాము ప్రధానిని గౌరవిస్తామని, కానీ రఘునందన్ రావు వంటి వారి విమర్శల వల్లే తాము కూడా ప్రతివిమర్శలు చేయాల్సి వస్తోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు."కాంగ్రెస్ వాళ్ల నాలుకలు చీరడం సాధ్యమా? కేటీఆర్ నాలుక కోస్తే ఏమొస్తుంది?" అంటూ జగ్గారెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్ సినిమా స్క్రిప్టులు చదివి డైలాగులు చెబుతారని ఆయన ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వానికి సత్తా లేకుండానే సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసిందా? అని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని గుర్తుచేశారు. తాము పబ్లిసిటీ చేసుకోవడం లేదని, కానీ ఏడాదిలోనే వేలాది ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని జగ్గారెడ్డి వివరించారు.



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# యువతకు స్వయం ఉపాధే లక్ష్యంగా..
# రాజీవ్ యువ వికాస పథకం..

## సంక్షేమశాఖ, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలతో కలెక్టర్ గౌతమ్ సమీక్ష..

- తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన రాజీవ్ యువ వకాస పథకంపై కలెక్టర్ సమావేశం..
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరేలా దరఖాస్తులు పరిశీలించాలి..
- అర్హత కలిగిన దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని ఆదేశం..
- ఆన్‌లైన్‌లో చేయని అవసరమైన సర్టిఫికెట్లు అభ్యర్థులకి ఫోన్‌లు చేసి తెప్పించుకోండి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 6:** తెలంగాణ ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో, ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు.. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, ఎంపిడిఓలతో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరే విధంగా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులు, పరిశీలించిన వాటిపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.. అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని సూచించారు.. అదేవిధంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్‌ల కోసం అభ్యర్థలకు ఫోన్ చేసి తెప్పించుకొని, బ్యాంకర్స్ లాగిన్‌కి పంపాలని తెలియజేశారు.. పూర్తిగా అర్హత లేని దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టర్ సూచించారు.. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు..

అయితే ఇందులో మొదటి, రెండవ కేటగిరిలకు సిబిల్ స్కోర్ అవసరం లేదని..! 3, 4 కేటగిరీల ధరఖాస్తులకు మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.. ఒక మున్సిపాలిటికి చెందిన దరఖాస్తులు, వేరే మున్సిపాలిటిలోకి, మారినా..! అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వెరొక

### కేటగిరీల వారి దరఖాస్తులకు.. సీబిల్ స్కోర్ అవసరం..

వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాలిటికి, సంబంధిత వర్గాలకు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ లిస్టులను ఎప్పటికప్పుడు పంపించాలని అధికారులకు సూచించారు.. వచ్చిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టర్‌తో ప్రస్తావించగా..! అవసరమైన సలహాలను సూచనలను కలెక్టర్ అధికారులకు సూచించారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారలదేనని కలెక్టర్ స్పష్టం చేశారు..

### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన..

సమావేశంలో అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ గౌతమ్ పరిశీలించారు.. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయనసమీక్షించారు.. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. లబ్ధిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు లబ్ధిదారుల జాబితాను ఆన్‌లైన్‌లో తనకు పంపాలని కలెక్టర్ సూచించారు.. ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్‌ఈడి బాబు మోసిస్, ఎల్డిఎం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, హౌజింగ్ ఈడి రమణ మూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..






# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్ పెన్ పవర్:** తమ డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యాయి. దీర్ఘకాలికంగా పెండింగ్?లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించకుంటే 2025, మే 7 నుంచి సమ్మెకు దిగుతామని ఇప్పటికే ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. ఆర్టీసీ కార్మికుల బాటలోనే.. సింగరేణి కార్మికులు కూడా ఈ నెల చివర్లో సమ్మెకు సిద్ధమయ్యారు. ఉద్యోగ సంఘాలు వరుసగా సమ్మెలకు సిద్ధమవుతుండటంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.

ఈ మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముగ్గురు సీనియర్ ఐఏఎస్? అధికారుల కూడిన కమిటీ ఏర్పాటు ఏర్పాటు చేసింది. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్ నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్?తో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఉద్యోగులతో చర్చించి ప్రభుత్వానికి నివేదిక అందిజేయనుంది. వీలైనంత తొందరగా ప్రభుత్వ సంఘాలతో చర్చలు జరిపి నివేదిక అందజేయాలని ప్రభుత్వం కమిటీని ఆదేశించింది.

# కుటుంబ పెద్దే నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏమిటి..

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రానికి అప్పు పుట్టడం లేదని, బ్యాంకులు తమను దొంగల్లా చూస్తున్నాయంటూ సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా పచ్చి అబద్ధాలు చెప్పడం సరికాదని హితవు పలికారు.ఎల్లారెడ్డిపేటలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఢిల్లీ వెళితే ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్లు ఇవ్వలేదనడాన్ని ఆయన తోసిపుచ్చారు. ఈయన అప్పు కోసం వెళితే చెప్పులు ఎత్తుకెళ్లేవాడిలా చూస్తున్నారట... అది బహుశా కాంగ్రెస్ సంస్కృతేమోనని ఎద్దేవా చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో సీఎం రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చుతున్నారని విమర్శించారు.

ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు ధైర్యం చెప్పాల్సిన ముఖ్యమంత్రే స్వయంగా రాష్ట్రం దివాళా తీసిందంటూ వారిలో భయాందోళనలు రేకెత్తించడం ఏమిటని సంజయ్ ప్రశ్నించారు. కుటుంబ పెద్దే ఇలా నిస్సహాయత వ్యక్తం చేస్తే పరిస్థితి ఏంటని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నడపలేమనే స్థితికి వచ్చిందని, చేతులెత్తేసిందని ఆయన ఆరోపించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసినట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని అన్నారు.

రాష్ట్రంపై రూ. 7 లక్షల కోట్ల అప్పు ఉందని ఎన్నికలకు ముందే కాంగ్రెస్ పార్టీకి తెలుసని బండి సంజయ్ గుర్తుచేశారు. అప్పుల విషయం తెలిసి కూడా ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేమని సీఎం రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా పరోక్షంగా అంగీకరించారని సంజయ్ వ్యాఖ్యానించారు.

వృద్ధులకు రూ. 4 వేల పింఛన్, మహిళలకు నెలకు రూ. 2,500, తులం బంగారం, నిరుద్యోగులకు రూ. 4 వేల భృతి, విద్యార్థులకు రూ. 5 లక్షల భరోసా వంటి హామీలన్నీ ఉత్తమాటలేనని ఇప్పుడు తేలిపోయిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని చేతబట్టి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నించారు. ఈ హామీల అమలు విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యంగా రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు వెంటనే సమాధానం చెప్పి తీరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కథ 'ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్' అన్నట్లుగా ఉందని, సీఎం వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి మోసపూరిత కాంగ్రెస్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని బండి సంజయ్ హెచ్చరించారు.

# వారి పేర్లు కూడా గుర్తు లేదు కానీ.. ఏపీ కేంద్రమంత్రుల్ని చూస్తే సంతోషం వేసింది: అద్దంకి దయాకర్

- అమరావతి కోసం లక్ష కోట్ల రూపాయలు తీసుకు వచ్చారన్న అద్దంకి దయాకర్
- తెలంగాణ బీజేపీ ప్రజాప్రతినిధులు ఏమీ తీసుకు రావడం లేదని విమర్శ
- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై రేవంత్ రెడ్డి వాస్తవాలను వివరించారని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు రాజధాని అమరావతి కోసం లక్ష కోట్ల రూపాయలు తీసుకువచ్చారని, వారిని చూస్తుంటే సంతోషంగా ఉందని, కానీ తెలంగాణకు చెందిన కేంద్రమంత్రులు ఏమీ తీసుకురావడం లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. పక్క రాష్ట్రంలోని కేంద్ర మంత్రుల పేర్లు కూడా సరిగ్గా గుర్తు లేదని, కానీ వారు తమ రాష్ట్రం కోసం నిధులు తీసుకువచ్చారని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం అక్కడి బీజేపీ నేతలు కేంద్రంతో పోరాడుతుంటే, తెలంగాణ బీజేపీ నేతలు ఏమీ చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీకి ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, తెలంగాణ నుండి ఇద్దరు కేంద్రమంత్రులుగా ఉన్నప్పటికీ, తెలంగాణకు వారు చేసిందేమీ లేదన్నారు. వీరికి ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప మరొక పని లేదని మండిపడ్డారు. రైతు భరోసా గురించి బండి సంజయ్ ఏదో బాధపడుతున్నట్లుగా ఉన్నారని, కానీ దానిని తీసేస్తామని ఎవరూ చెప్పలేదని తెలిపారు. చేతనైతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వద్దకు వెళ్లి తెలంగాణ రాష్ట్రానికి ఏమైనా సాధించుకొని రావాలని హితవు పలికారు. కనీసం విభజన చట్టంలోని అంశాలనైనా సాధించుకొని రావాలని అన్నారు. ఈటల రాజేందర్ వైఖరి సగం బీజేపీ, సగం బీఆర్ఎస్ అన్నట్లుగా ఉందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

**రేవంత్ రెడ్డి వాస్తవాలను వివరించారు**

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వాస్తవాలను నిష్పక్షపాతంగా వివరిస్తున్నారని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో చేసిన అప్పుల కారణంగా ప్రస్తుతం నెలకు ఏకంగా రూ.7 వేల కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణను దోచుకున్నది బీఆర్ఎస్ నాయకులేనని విమర్శించారు. ఉద్యమం పేరుతో నాటకమాడి, సొంత పార్టీని నిర్మించుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రవర్తనలో ఇప్పటికీ ఎలాంటి మార్పు రాలేదని, ఆయన పాత పద్ధతులనే అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు. కాలు విరిగినప్పటికీ కేటీఆరే ప్రెస్ మీట్ పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నిస్తూ, కేటీఆర్‌ను రాజకీయంగా తెరపైకి తీసుకురావడానికి కేసీఆర్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారని ఆరోపించారు. ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో సీనియర్ నేత హరీశ్ రావు ఫోటో కనిపించలేదని అన్నారు. హరీశ్ రావును కరివేపాకులా వాడుకుని పక్కన పెట్టేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## కర్రెగుట్ట దగ్గర కాల్పుల మోత.. మహిళా నక్సల్ మృతి.. ఇద్దరు జవాన్లకు గాయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** కర్రెగుట్టల వద్ద కాల్పుల మోత మోగింది. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మహిళా నక్సల్ మృతి చెందగా.. ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. కాగా, మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర బలగాలు ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఛత్తీస్?గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రె గుట్టలను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. ఈ క్రమంలోనే మంగళవారం (మే 6) బీజాపూర్ సరిహద్దు ప్రాంతంలోని కర్రెగుట్ట వద్ద కూంబింగ్ నిర్వహిస్తుండగా భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మరణించింది. తమ కంచుకోటైన కర్రెగుట్టల్లో మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ కుక్కర్ బాంబులు పేలి ఒక జవాన్ మృతి చెందగా.. ఇద్దరు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. జవాన్లను చికిత్స నిమిత్తం వెంటనే ఆసుపత్రికి తరలించారు. కాగా, ఆపరేషన్ కర్రెగుట్టలో భాగంగా ఇప్పటి వరకు జరిగిన సెర్చ్ ఆపరేషన్?లో మొత్తం నలుగు నక్సలైట్లు మృతి చెందగా.. భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఆపరేషన్?లో చాలా మంది మావోయిస్టు కీలక నేతలు చనిపోయారని, మరికొందరు గాయపడ్డారని సమాచారం. భౌగోళిక పరంగా అనేక సవాళ్లు ఎదురైతున్నప్పటికీ.. భద్రతా దళాలు మావోయిస్టుల అంతమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఇప్పటివరకు వందల నక్సలైట్ రహస్య స్థావరాలు, బంకర్లను నాశనం చేశారు జవాన్లు. బీజాపూర్ నైరుతి సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ సమాచారం రావడంతో డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ బృందం ముమ్మురంగా తనిఖీలు చేపట్టింది.

## ఓబులాపురం మైనింగ్ కేసు.. కోర్టు తీర్పుపై సబితా ఇంద్రారెడ్డి స్పందన

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజకీయంగా పెను సంచలనం సృష్టించిన ఓబులాపురం మైనింగ్ కేసులో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఊరట లభించింది. ఈ కేసులో ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తూ సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పు పట్ల సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని, చివరకు న్యాయమే గెలిచిందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా కోర్టు వెలుపల మీడియాతో మాట్లాడుతూ, "పన్నెండున్నరేళ్ల క్రితం ఈ కేసు విషయంలో కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కాను. ఎలాంటి తప్పు చేయకపోయినా నన్ను ఈ కేసులో చేర్చడం తీవ్రంగా బాధించింది. అయితే, న్యాయవ్యవస్థ ద్వారా నాకు తప్పక న్యాయం జరుగుతుందని మొదటి నుంచి నమ్మాను. ఈ రోజు ఆ నమ్మకమే నిజమైంది" అని సబితా ఇంద్రారెడ్డి ఉద్వేగంగా తెలిపారు.కొన్ని సంవత్సరాలుగా తాను ఎదుర్కొన్న మానసిక వేదనను ఆమె గుర్తుచేసుకున్నారు. "ఇన్నేళ్లుగా నేను ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలిగా చిత్రీకరించారు. జైలుకు వెళతానని దుష్ప్రచారం చేశారు. ఆ మాటలు నన్ను తీవ్రంగా గాయపరిచాయి. అయినప్పటికీ, నా జిల్లా ప్రజలు, ముఖ్యంగా నా నియోజకవర్గ ప్రజలు నాపై సంపూర్ణ విశ్వాసం ఉంచి నా వెన్నంటే నిలిచారు. ఎవరెన్ని రకాలుగా మాట్లాడినా వాటిని నమ్మకుండా నాకు మద్దతుగా నిలిచి నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఈ కష్టకాలంలో నాతో పాటు ఉండి, ధైర్యం చెప్పిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆమె పేర్కొన్నారు. న్యాయవ్యవస్థకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పాక్ ప్రజాస్వామ్యంపై సైన్యం పడగ... స్పెషల్ స్టోరీ



**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్య పరిపాలన కోసం దశాబ్దాలుగా సాగుతున్న పోరాటం, రాజకీయ పరిపక్వతకు బదులుగా సంస్థాగత ఆధిపత్యానికి ఒక హెచ్చరికగా నిలుస్తోంది. 1947లో గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించాలని వ్యవస్థాపక నాయకత్వం ఆశించినప్పటికీ, నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పడంలో పాకిస్థాన్ నిరంతరం విఫలమవుతూనే ఉంది. ఈ వైఫల్యం వెనుక పాకిస్థాన్ సైన్యం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నది బహిరంగ రహస్యమే అయినా, దానిని సవాలు చేసే ప్రయత్నాలు చాలా అరుదు. దశాబ్దాలుగా సైన్యం రాజకీయ అధికార కేంద్రంలో తనను తాను చొప్పించుకుని, పౌర నాయకత్వాన్ని బలహీనపరుస్తూ, ప్రజాస్వామ్య సంస్థలను నిర్వీర్యం చేస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ఒక మిశ్రమ పాలనా వ్యవస్థగా కనిపిస్తోంది. పైకి పౌర ప్రభుత్వం ఉన్నట్లు కనిపించినా, తెరవెనుక సైనిక వ్యవస్థే చక్రం తిప్పుతోంది. ఈ ఏర్పాటుపై ప్రజల్లో అసంతృప్తి పెరిగినప్పుడల్లా, జాతీయ భద్రతకు తామే ఏకైక రక్షకులమని సైన్యం తనను తాను ప్రచారం చేసుకుంటుంది. భారత్ నుంచి ముప్పు, అంతర్గత కుట్రలు, విదేశీ శక్తుల జోక్యం వంటి కథనాలను తరచూ ప్రచారంలోకి తెస్తూ, తనకు అనుకూలమైన మీడియా, అనుబంధ సంస్థల ద్వారా తన ఆధిపత్యాన్ని సమర్థించుకుంటుంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై దాడికి ముందు, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రాజకీయ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం దీనికి నిదర్శనం. భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందని ఊహించి, దానిని ఆసరాగా చేసుకుని ప్రజామద్దతు కూడగట్టుకోవాలనేది సైనిక ఉన్నతాధికారుల వ్యూహంగా కనిపిస్తోంది.

ఈ సైనిక తరహా పాలన, పాకిస్థాన్ వ్యవస్థాపకుడు ముహమ్మద్ అలీ జిన్నా ఆశయాలకు పూర్తిగా విరుద్ధం. ఇస్లామిక్ గణతంత్రాన్ని ప్రజాస్వామ్య సూత్రాలు, సంస్థాగత సమగ్రత, సామాజిక-రాజకీయ సమానత్వం ఆధారంగా నిర్మించాలని ఆయన ఆకాంక్షించారు. 1948 ఫిబ్రవరి 21న పాకిస్థాన్ సైన్యంలోని 5వ, 6వ రెజిమెంట్లను (గతంలో బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో భాగం) ఉద్దేశించి జిన్నా మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన దేశ భౌగోళిక పరిధులలో "ఇస్లామిక్ ప్రజాస్వామ్యం, ఇస్లామిక్ సామాజిక న్యాయం, మానవ సమానత్వం" విలువలను కాపాడాలని సైన్యాన్ని కోరారు. అయితే, జిన్నా ఏ సంస్థను సరైన మార్గంలో నడిపించాలని ఆశించారో, అదే సంస్థ త్వరలోనే దారి తప్పింది. రాజ్యాంగ సభలో ఆయన చేసిన ప్రసంగం పాకిస్థాన్ సైద్ధాంతిక దృక్పథానికి స్పష్టమైన వ్యక్తీకరణగా ప్రసిద్ధి చెందినప్పటికీ, పాకిస్థాన్ సైన్యం దానిని చాలావరకు విస్మరించింది. రాజకీయాల్లోకి సైన్యం క్రమంగా చొరబడటం, జిన్నా ప్రతిపాదించిన రాజ్యాంగ విలువలను బలహీనపరిచింది. పాకిస్థాన్ ఏర్పడిన తొలి దశాబ్దంలోనే ఈ సైనిక పెత్తన ధోరణులు ప్రమాదకరంగా పెరిగి, వలసవాదానంతర దేశ నిర్మాణ ప్రయత్నాలకు మూలమైన ప్రజాస్వామ్య ఆకాంక్షలను దెబ్బతీశాయి. రాజ్యాంగబద్ధత, పౌర అధికారం క్రమంగా క్షీణించడంతో స్పష్టమైన ఈ సైనిక పెత్తన ధోరణులు చివరికి 1958లో పూర్తిస్థాయి సైనిక తిరుగుబాటుకు దారితీశాయి. ఈ తొలి రాజ్యాంగ సంక్షోభంలో, అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా, జనరల్ అయూబ్ ఖాన్‌తో కుమ్మక్కై 1956 రాజ్యాంగాన్ని రద్దు చేసి, అప్పుడప్పుడే రూపుదిద్దుకుంటున్న ప్రజాస్వామ్య చట్రాన్ని కూల్చివేశారు. విచిత్రమేమిటంటే, మీర్జా తనే అధికారం కట్టబెట్టిన సైనిక యంత్రాంగం చేతిలోనే పదవీచ్యుతుడై, సుదీర్ఘకాలం నిరంకుశ సైనిక పాలనకు మార్గం సుగమం చేశాడు. ఈ మౌలికమైన విఘాతం పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థలో సైన్యం ఆధిపత్య పాత్రను సుస్థిరం చేయడమే కాకుండా, 1971లో తూర్పు పాకిస్థాన్ విడిపోయి బంగ్లాదేశ్ ఏర్పడటంతో దేశ విభజనకు దారితీసిన వ్యవస్థాగత అస్థిరతకు బీజం వేసింది.అప్పటి నుంచి సైన్యం పట్టు మరింత బలపడింది. సంవత్సరాలు గడుస్తున్న కొద్దీ, రాజకీయ రంగంలోనే కాకుండా దేశ ఆర్థిక నిర్మాణంలోనూ సైన్యం తన ప్రభావాన్ని విస్తరించింది. 1980లలో జనరల్ జియా-ఉల్-హక్ పాలన దీనికి ఒక నిర్వచనాత్మక ఉదాహరణ. ఆయన పదవీకాలం సైనిక అధికారాన్ని సుస్థిరం చేయడమే కాకుండా, పాకిస్థాన్ సామాజిక స్వరూపాన్ని మార్చివేసి, సైద్ధాంతిక మధ్యవర్తిగా సైన్యం పాత్రను మరింత పటిష్ఠం చేసిన బలవంతపు ఇస్లామీకరణతో గుర్తించబడింది. 2020 నాటికి, పాకిస్థాన్ సైనిక ఆర్థిక సామ్రాజ్యం 20 బిలియన్ డాలర్లకు పైగా విలువైన, బహుళ రంగాల కార్పొరేట్ సంస్థగా రూపాంతరం చెందింది. సూదుల నుంచి మినరల్ వాటర్ బాటిళ్ల వరకు ప్రాథమిక వస్తువుల తయారీ, రోడ్ల నిర్మాణం, ఆస్తి అభివృద్ధి వంటి ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల వరకు ఆర్థిక రంగంలో సైన్యం వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించాయి. 2016లో పాకిస్థానీ సెనేట్‌కు సమర్పించిన ఒక నివేదిక ప్రకారం, సాయుధ దళాలు అస్కరీ సిమెంట్, అస్కరీ బ్యాంక్, ఫౌజీ మీట్, అస్కరీ షుగర్ మిల్స్, షాపింగ్ సెంటర్లు, నివాస గృహ పథకాలతో సహా 50కి పైగా వ్యాపార సంస్థలను పర్యవేక్షిస్తున్నాయి. ఈ కార్యకలాపాలు ప్రధానంగా ఫౌజీ ఫౌండేషన్, బహ్రియా ఫౌండేషన్, షాహీన్ ఫౌండేషన్, ఆర్మీ వెల్ఫేర్ ట్రస్ట్ అనే నాలుగు సంస్థాగత సంస్థల ద్వారా నిర్వహించబడుతున్నాయి.

ఈ విస్తృతమైన రాజకీయ-ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోవడం, కొనసాగించడం సైనిక స్థాపనకు ప్రధాన సంస్థాగత ప్రాధాన్యతగా మారింది. ఫలితంగా, పౌర పాలనపై తన ఆధిపత్యాన్ని కొనసాగించడం కేవలం సాంప్రదాయిక భద్రతా వాదనల ద్వారా మాత్రమే కాకుండా, దాని గణనీయమైన భౌతిక ప్రయోజనాలు, సైద్ధాంతిక ప్రభావాన్ని కాపాడుకోవడంతో అంతర్గతంగా ముడిపడి ఉంది - ఇది తరచుగా ప్రజాస్వామ్య ఏకీకరణ, పౌర ప్రాబల్యానికి హానికరం.ఈ సైనికీకరించిన రాజకీయ నిర్మాణం యొక్క సమగ్ర ప్రభావం పౌర అధికారాన్ని నిలకడగా బలహీనపరచడమే. ఫలితంగా, పాకిస్థాన్ పాలనా వ్యవస్థలో స్వతంత్ర చట్టబద్ధత లేదా సంస్థాగత కొనసాగింపును సాధించడానికి పౌర అధికారం నిరంతరం పోరాడుతూనే ఉంది. సైనిక స్థాపన యొక్క పాతుకుపోయిన ఆధిపత్యాన్ని ఎదిరించే ఏ పౌర రాజకీయ నాయకుడైనా నిర్బంధ లేదా న్యాయవ్యవస్థేతర చర్యల ద్వారా క్రమంగా పక్కకు నెట్టబడ్డాడు. 1977 సైనిక తిరుగుబాటులో తొలగించబడిన తరువాత, పెరుగుతున్న ప్రజాదరణ, సైనిక పర్యవేక్షణకు ప్రతిఘటన కారణంగా 1979లో ప్రధానమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోను ఉరితీయడం ఈ నమూనాకు ఒక ముఖ్యమైన ఉదాహరణ. ఇది రాజకీయ ప్రేరేపిత చర్యగా పరిగణించబడుతుంది.

రాజకీయ రంగంలో సైన్యం పాతుకుపోయిన ప్రభావాన్ని బహిరంగంగా సవాలు చేసినందుకు ప్రతీకారంగా మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్‌పై ప్రస్తుతం కొనసాగుతున్న శిక్షాత్మక చర్యలలో ఈ చారిత్రక పూర్వాపరాలు ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ పునరావృత అణచివేత నమూనాలు రాజకీయ స్వాతంత్ర్యం పట్ల సైన్యం యొక్క నిరంతర విముఖతను, ప్రజాస్వామ్య సంస్థలపై ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి దాని వ్యవస్థాగత ప్రయత్నాన్ని నొక్కి చెబుతున్నాయి.

ఈ వ్యవస్థాగత అవసరాలు సమష్టిగా పాకిస్థాన్ సైన్యం ప్రజాస్వామ్య ఏకీకరణ యొక్క ఏ అర్థవంతమైన ప్రక్రియకైనా వ్యతిరేకతను కొనసాగించడానికి దోహదం చేస్తాయి, తద్వారా రాజ్య యంత్రాంగంపై దాని నిరంకుశ నియంత్రణను సుస్థిరం చేస్తాయి. ఫలితంగా, ఈ వ్యవస్థ ప్రజాస్వామ్యం కోసం కాకుండా, నియంత్రణ కోసం రూపొందించబడింది. ఈ పౌర-సైనిక అసమతుల్యత యాదృచ్ఛికం కాదు... బదులుగా, ఇది సంస్థాగత స్వీయ-పరిరక్షణ, ఆర్థిక ప్రయోజనాలు, సైద్ధాంతిక ఆధిపత్యం యొక్క సంక్లిష్ట పరస్పర చర్య ద్వారా క్రమపద్ధతిలో సమర్థించబడుతుంది.

సైన్యం ప్రాధాన్యతను సవాలు చేయనంత వరకు మాత్రమే పౌర సంస్థలు పనిచేయడానికి అనుమతించబడతాయి. ఇది పాలన కాదు... ఇది ప్రజాస్వామ్య ముసుగులో సంస్థాగతమైన నిరంకుశత్వం. రాజకీయ రంగం నుంచి సైన్యాన్ని తొలగించడానికి చాలా ప్రతిష్ఠాత్మకమైన విధానం అవసరం. సైనిక పాలన యొక్క సైద్ధాంతిక, భౌతిక పునాదులను ఎదుర్కోగల సామర్థ్యం ఉన్న నిరంతర, వ్యవస్థీకృత, విశ్వసనీయ రాజకీయ ఉద్యమం కావాలి. అటువంటి ఉద్యమం ఉద్భవించే వరకు, పాకిస్థాన్ నియంత్రిత ప్రజాస్వామ్య స్థితిలోనే చిక్కుకుపోతుంది, దాని పౌరులు తమకు ప్రాతినిధ్యం వహించని లేదా అధికారం ఇవ్వని వ్యవస్థకు పరిమితం చేయబడతారు.

# దశాబ్దంలోనే SBI అతిపెద్ద రిక్రూట్‌మెంట్ డ్రైవ్.. 18 వేల పోస్టులకు త్వరలో నోటిఫికేషన్.. డీటైల్స్ ఇవే






**హైదరాబాద్ పెన్ పవర్:**జాబ్స్ కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఎస్బీఐ బంపర్ న్యూస్ చెప్పింది. వంద కాదు వెయ్యి కాదు.. ఏకంగా 18 వేల పోస్టులను నింపేందుకు రంగం సిద్ధం చేసింది. దశాబ్ద కాలంలో ఇంత భారీ ఎత్తున ఉద్యోగాలు నియామకాలు ఏ బ్యాంకూ జరపలేదంటే అతిశయోక్తి కాదు. 2025-26 ఫైనాన్షియల్ ఇయర్ కు గానూ అతిపెద్ద రిక్రూట్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్బీఐ అధికారికంగా ప్రకటించింది. ఎస్బీఐ బ్యాంకు నియమించుకునే ఉద్యోగాల జాబితాలో 3 వేల ఆఫీసర్లను ప్రత్యేకంగా తీసుకోనుంది. అందులో ప్రొబేషనరీ ఆఫీసర్లు లోకల్ బ్యాంక్ ఆఫీసర్లు ) పోస్టులు కీలకంగా ఉన్నాయి. ఉద్యోగాల కోసం.. అందులో ముఖ్యంగా బ్యాంకు జాబ్స్ కోసం ప్రిపేర్ అవుతున్న వారికి ఇదైతే గోల్డెన్ ఆపర్చునిటీ అనే చెప్పవచ్చు. రాబోయే రిక్రూట్ మెంట్ లో అతి ముఖ్యమైన అంశం ఏంటంటే.. ఎస్బీఐ టెక్నికల్ టీమ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను డెవలప్ చేసుకోవాలని నిర్ణయించింది. ఈ స్ట్రాటజీలో భాగంగా 1600 మంది సిస్టమ్ ఆఫీసర్లను తీసుకోనుంది. డిజిటల్, ఐటీ స్కిల్స్ ఉన్న వాళ్లతో ఒక పెద్ద టీమ్ ను తయారు చేసేందుకు ప్లాన్ సిద్ధం చేసింది. అయితే గత పదేళ్లలో ఇంత భారీగా నియామకాలను ఎస్బీఐ ఎప్పుడూ చేపట్టలేదు. ఈ నియామకాలలో 13 వేల 500 నుంచి 14 వేల వరకు క్లరికల్ స్టాఫ్, 3 వేల మంది ప్రొబేషనరీ ఆఫీసర్లు, 16 వందల మంది సిస్టమ్ ఆఫీసర్లను రిక్రూట్ చేయనున్నట్లు ఎస్బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టీ ప్రకటించారు. ఇది బ్యాంకిగ్ సెక్టార్ లోనే అతిపెద్ద రిక్రూట్ మెంట్ కానుందని ఆయన అన్నారు.

ఇంకేంటి.. క్లరికల్ ఆప్టిట్యూడే కాకుండా.. డిజిటల్, కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్నవారికి కూడా ఈ రిక్రూట్ మెంట్ ఓ పెద్ద వరం అని చెప్పవచ్చు. జాబ్స్ కోసం ప్రిపేర్ అయ్యేవాళ్లు.. ఎస్బీఐ రిక్రూట్ మెంట్ ను కాస్త సీరిసయస్ గా తీసుకుని సాధన చేస్తే.. మీరు కూడా జాబ్ కొట్టేయవచ్చు.

## 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పు

**గాలి జనార్ధన్ రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు**




**హైదరాబాద్ పెన్ పవర్:** 15 ఏళ్ల తర్వాత ఓబులాపురం మైనింగ్ కేసులో సిబిఐ కోర్టు తుది తీర్పును వెలువరించింది. ఈ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డి సహా ఐదుగురిని దోషులుగా తేల్చింది. ఎ1గా బివి శ్రీనివాసరెడ్డి, ఎ2గా గాలి జనార్ధన్‌రెడ్డిలను, ఎ3గా విడి రాజగోపాల్‌ను, ఎ4గా ఓఎంసి కంపెనీని, ఎ7గా మెఫజ్ అలీఖాన్‌ను దోషులుగా నిర్ధారించింది. ఈ కేసులో గాలి జనార్ధన్ రెడ్డి సహా మిగితా వారికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించింది. 2022లోనే ఎ6గా ఉన్న శ్రీలక్ష్మిని ఈ కేసులో నుంచి హైకోర్టు డిశ్చారి చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో ఎ9గా ఉన్న సబితా ఇంద్రరెడ్డిని నిర్ధోషిగా తేల్చింది. 2004-2009 మధ్య గనుల మంత్రిగా సబిత పని చేశారు. ఇప్పటికే ఈ కేసులో ఎ5గా ఉన్న లింగారెడ్డి మృతి చెందారు. ఎ8 విశ్రాంత ఐఎఎస్ కృపానందంను కూడా నిర్ధోషిగా కోర్టు తేల్చింది.ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో నాటి ఉమ్మడి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. 2011లో మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసింది. అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి, గాలి జనార్దన్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చింది. మొత్తంగా ఈ కేసులో 9 మందిని నిందితులుగా చేర్చింది. ఏ1గా బీవీ శ్రీనివాసరెడ్డి, ఏ2గా గాలి జనార్దన్ రెడ్డి, ఏ3గా గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్, ఏ4గా ఓఎంసీ మైనింగ్ కంపెనీ, ఏ5గా లింగారెడ్డి, ఏ6 ఐఏఎస్ శ్రీలక్ష్మి, ఏ7గా మెఫజ్ అలీఖాన్, ఏ8గా మాజీ ఐఏఎస్ కృపానందం, ఏ9గా సబితా ఇంద్రారెడ్డి పేర్లను చేర్చింది. ఈ కేసులో భాగంగా నాంపల్లి సీబీఐ కోర్టు 219 మంది సాక్షులను విచారించింది. 3400 పత్రాలను పరిశీలించింది.

## తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా.. రైట్..రైట్

**హైదరాబాద్ పెన్ పవర్:** లంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు.

# డాక్టర్ వీడియో కాల్ ట్రీట్మెంట్... తెలంగాణ మహిళ గర్భంలోనే కవలలు మృతి

- ఏడేళ్ల తర్వాత ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చిన మహిళ
- డాక్టర్ ఫోన్‌లో సూచనలు, నర్సుల చికిత్సతో కవలలు మృతిచెందారని ఆరోపణ
- వైద్యురాలి నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు, కేసు నమోదు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఏడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సంతాన భాగ్యానికి నోచుకున్న ఓ దంపతుల ఇంట తీవ్ర విషాదం నెలకొంది. వైద్యురాలి నిర్లక్ష్యం కారణంగా కడుపులోనే కవలలు మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న సంఘటన రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది. డాక్టర్ అందుబాటులో లేని సమయంలో ఫోన్ ద్వారా ఆమె ఇచ్చిన సూచనల మేరకు నర్సులు చేసిన వైద్యం వికటించిందని బాధితురాలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే, రంగారెడ్డి జిల్లా ఎలిమినేడు గ్రామానికి చెందిన బత్తి కీర్తి వివాహమైన ఏడేళ్ల తర్వాత ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) పద్ధతి ద్వారా ఐదు నెలల క్రితం గర్భం దాల్చారు. ఆమె డాక్టర్ అనుషా రెడ్డి పర్యవేక్షణలో విజయలక్ష్మి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గత నెలలో సాధారణ తనిఖీల నిమిత్తం ఆసుపత్రికి వెళ్లగా, కీర్తి గర్భాశయ ముఖద్వారం వదులుగా ఉందని గుర్తించిన డాక్టర్ అనుషా రెడ్డి, కొన్ని కుట్లు వేసి, విశ్రాంతి తీసుకోవాలని సూచించి ఇంటికి పంపినట్లు సమాచారం. అయితే, సుమారు నెల రోజుల తర్వాత, గత ఆదివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కీర్తికి తీవ్రమైన ప్రసవ వేదన రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన అదే విజయలక్ష్మి ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో డాక్టర్ అనుషా రెడ్డి ఆసుపత్రిలో అందుబాటులో లేరని తెలిసింది. దీంతో డాక్టర్ అనుషా రెడ్డి ఆడియో, వీడియో కాల్స్ ద్వారా నర్సులకు పలు వైద్య ప్రక్రియలు చేపట్టాలని, ఇంజక్షన్లు ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. నొప్పి నివారణకు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత కీర్తికి వేసిన కుట్లు ఊడిపోయాయని కొన్ని నివేదికలు పేర్కొంటున్నాయి. ఉదయం సుమారు 10.30 గంటల సమయంలో కీర్తి గర్భం నుంచి శిశువులను బయటకు తీశారు. ఈ క్రమంలో ఆమెకు తీవ్ర రక్తస్రావం అయింది. అప్పటికే ఆసుపత్రికి చేరుకున్న డాక్టర్ అనుషా రెడ్డి... కవలలు మృతిచెందినట్లు తెలిపారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

"నాకు కడుపులో నొప్పిగా ఉండటంతో ఫోన్ చేస్తే ఇంజక్షన్ తీసుకోమన్నారు. ఆందోళనగా ఉండటంతో అరగంటలో ఆసుపత్రికి వచ్చాం. డాక్టర్ ఫోన్‌లోనే నర్సులకు సలహాలివ్వడంతో వారు చికిత్స ప్రారంభించారు. నర్సు నన్ను రెండుసార్లు తనిఖీ చేశారు. నాకు రక్తస్రావం మొదలైంది. నా బిడ్డలు బయటకు వచ్చిన తర్వాతే డాక్టర్ వచ్చారు. పిల్లలు చనిపోయారని చెప్పారు. డాక్టర్ నన్ను అసలు చూడనే లేదు" అని కీర్తి కన్నీటిపర్యంతమయ్యారు.

కీర్తి కుటుంబ సభ్యులు వైద్య నిర్లక్ష్యంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరోగ్యశాఖ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

# గచ్చిబౌలిలో హైడ్రా బుల్డోజర్లు.. అక్రమ కట్టడాల కూల్చివేతలు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో మరోసారి హైడ్రా కూల్చివేతలు మొదలయ్యాయి. ఈసారి గచ్చిబౌలిలోని అక్రమ కట్టడాలపై అధికారులు గురిపెట్టారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టిన భారీ భవనాలను నేలమట్టం చేస్తున్నారు. మంగళవారం ఉదయాన్నే గచ్చిబౌలి చేరుకున్న అధికారులు.. సంధ్య కన్వెన్షన్ లో అక్రమంగా నిర్మించిన మినీ హాల్ ను కూల్చివేశారు. ఫుడ్ కోర్టును కూడా తొలగించారు. మూడు భారీ బుల్డోజర్లతో గచ్చిబౌలిలో కూల్చివేతలు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. కూల్చివేతలపై ఆందోళన చేస్తున్న వారిని అదుపు చేయడానికి పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్ పరిధిలో కూల్చివేతలు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకున్నా ఈ లేఅవుట్ లో రోడ్లు, పార్కులు, స్థలాలను ఆక్రమించి భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. తాజాగా ఈ అక్రమ నిర్మాణాల తొలగింపును చేపట్టినట్లు వివరించారు. సంధ్య కన్వెన్షన్ లో అక్రమంగా నిర్మించిన వంటగదులు, రెస్ట్ రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు తెలిపారు.

# 1971 తర్వాత తొలిసారి దేశవ్యాప్త మాక్‌డ్రిల్స్... అప్పుడు ఎలా నిర్వహించారంటే?

**హైదరాబాద్ పెన్ పవర్:**దాదాపు ఐదు దశాబ్దాల విరామం తర్వాత దేశవ్యాప్తంగా పౌర రక్షణ మాక్‌డ్రిల్స్‌ను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. 1971 యుద్ధం తర్వాత ఈ స్థాయిలో దేశమంతటా ఇలాంటి డ్రిల్స్ చేపట్టడం ఇదే మొదటిసారి. సంక్షోభ సమయాల్లో, ముఖ్యంగా గగనతల దాడుల వంటి విపత్కర పరిస్థితుల్లో పౌరుల ప్రాణాలను ఎలా కాపాడుకోవాలనే దానిపై అవగాహన కల్పించడం, యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడమే ఈ మాక్‌డ్రిల్స్ ముఖ్య ఉద్దేశ్యం. ఇందుకోసం దేశవ్యాప్తంగా 259 కీలక ప్రాంతాలను కేంద్ర హెూం శాఖ ఎంపిక చేసింది. గతంలో 1962, 1965, 1971 యుద్ధాల సమయంలో ఇలాంటి మాక్‌డ్రిల్స్ నిర్వహించారు. కార్గిల్ యుద్ధ సమయంలో కూడా డ్రిల్స్ జరిగినా, అవి కేవలం సరిహద్దు రాష్ట్రాలకే పరిమితమయ్యాయి. కానీ ఈసారి దేశవ్యాప్తంగా వీటిని చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.




### 1971లో ఏం జరిగిందంటే?

1971 నాటి అనుభవాలను సీనియర్ జర్నలిస్టు మధురేంద్ర ప్రసాద్ సిన్హా గుర్తుచేసుకుంటూ, యుద్ధానికి కొన్ని రోజుల ముందు డ్రిల్స్ ప్రారంభమై, పాకిస్థాన్ లొంగిపోయే వరకు కొనసాగాయని తెలిపారు. "సాయంత్రం 6:30 గంటలకల్లా అందరూ ఇళ్లకు చేరుకునేవారు. సైరన్ మోగగానే లైట్లు ఆపేసి, సురక్షిత ప్రాంతాల్లో నిశ్శబ్దంగా దాక్కునేవాళ్లం" అని ఆయన వివరించారు. సైరన్ వినగానే నేలపై పడుకుని చెవులు గట్టిగా మూసుకునేవారమని ఆర్కే శర్మ అనే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తన అనుభవాలను పంచుకున్నారు.

### అందుకే మాక్‌డ్రిల్స్

ఈ వక్‌డ్రిల్స్‌లో భాగంగా పలు కీలక అంశాలను పరీక్షించనున్నారు. శత్రు విమానాలు, క్షిపణులు లేదా డ్రోన్‌ల దాడుల హెచ్చరిక వ్యవస్థల పనితీరును అంచనా వేయడం, వాయుసేనతో హాట్‌లైన్, రేడియో కమ్యూనికేషన్‌ను సిద్ధం చేసుకోవడం, కంట్రోల్ రూమ్‌ల సామర్థ్యాన్ని పరీక్షించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే, బ్లాక్‌అవుట్ (లైట్లు పూర్తిగా ఆపివేయడం) సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి ప్రభావాన్ని అంచనా వేస్తారు. పౌరులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, హెూంగార్డులు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సభ్యులు ఈ డ్రిల్స్‌లో పాల్గొనాలని కేంద్రం పిలుపునిచ్చింది. సివిల్ డిఫెన్స్ సర్వీసుల (వార్డెన్ సేవలు, అగ్నిమాపక, సహాయక చర్యలు) స్పందనను, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రణాళికల పనితీరును కూడా ఈ డ్రిల్స్ ద్వారా పరిశీలిస్తారు.

అంతేకాకుండా, కీలకమైన పరిశ్రమలు, ప్రభుత్వ భవనాలు, సైనిక స్థావరాలు, విద్యుత్ కేంద్రాలు, కమ్యూనికేషన్ హబ్‌లను శత్రువుల ఉపగ్రహాలు, గగనతల నిఘా నుంచి దాచిపెట్టేందుకు కెమోఫ్లాజ్ (పరిసరాల్లో కలిసిపోయేలా రంగులు వేయడం లేదా కప్పడం) చేయడాన్ని కూడా సాధన చేయనున్నారు. 1971 యుద్ధ సమయంలో ఆగ్రాలోని ఖేరియా వైమానిక స్థావరం పాక్ లక్ష్యాల్లో ఒకటిగా ఉండటంతో, సమీపంలోని తాజ్‌మహల్‌కు హాని జరగకుండా ఆకుపచ్చటి వస్త్రంతో కప్పి ఉంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకోవచ్చు.

# క్యాన్సర్ నివారణ దిశగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** క్యాన్సర్ నివారణ దిశగా ప్రతి ఒక్కరికి అవగాహన, ఎన్ సి డి సర్వే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జ్ అధికారి ఎం టి కృష్ణబాబు తెలిపారు.మంగళవారం తనపల్లెలోని స్వయం సహాయక సంఘాల భవనాన్ని, సచివాలయం ను రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి ఎం. టి కృష్ణబాబు, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనర్ ఇన్చార్జి అధికారి మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాలు రుణాలను సంబంధించిన అంశాలు కాకుండా ఆరోగ్యపరమైన అంశాలపై కూడా సమావేశంలో చర్చించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులే కాకుండా వైద్య సిబ్బంది కూడా హాజరై ఆరోగ్యపర అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. సీజన్ వ్యాధులు, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వారు అందజేస్తున్న కిట్స్ ను సద్వినియోగం చేసుకునేలా ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు, ఎన్ సి డి లు సర్వే ప్రక్రియలో చేస్తున్నటువంటి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి వ్యాధులకు సంబంధించి సరైన డేటా తీసుకుంటున్నారో లేదో అని వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఎన్ సి డి సర్వే ప్రతి మనిషి యొక్క బేసిక్ ఆరోగ్య సమాచారాన్ని తెలుసుకోవడం కోసమేనని, కావున వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.




రక్తహీనత నివారణ దిశగా ఐరన్ మాత్రలు రెగ్యులర్ గా అందేలా చూడాలని తెలిపారు. క్యాన్సర్ నివారణ దిశగా అవగాహన కల్పించడంతో పాటు పొగాకు, సిగరెట్ వంటి హానికర మత్తు పదార్థాలు వాడడం వలన జరిగే నష్టం కూడా ప్రజలకు తెలియజేయన్నారు. ప్రారంభ దశలోని క్యాన్సర్ ను గుర్తించి నివారణ దిశగా ..జిల్లాలో మరెన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనీ అన్నారు.

అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ మరియు జోనల్ ఇన్చార్జి తనపల్లి సచివాలయం తనిఖీ చేసి సచివాల సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ సచివాలయం సిబ్బంది అందిస్తున్నటువంటి సేవలను ఆరా తీశారు. %ా% 4 సర్వే పక్రియ మరియు గుర్తించిన డేటా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కార దిశగా కృషిచేయాలని సచివాల సిబ్బందినీ ఆదేశించారు. పెన్షన్ పంపిణీ, హౌసింగ్, రీసర్వే, తదితరు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. గత రిసర్వే లో ఉన్న దొర్లిన తప్పులను సరిదిద్దేలా పక్కా గా మళ్ళీ రిసర్వే చేపడుతున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జోనల్ ఇన్చార్జి అధికారి కి తెలిపారు. జిల్లాలో క్యాన్సర్ నివారణ దిశగా అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. అందులో భాగంగా ఎన్ సి డి సర్వే ద్వారా కూడా ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన తో పాటు నివారణ మార్గాలను వైద్య సిబ్బంది తెలియ చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, మహిళా సంఘాల సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 259 ప్రదేశాలల్లో యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్



**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్–పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. భారత్ ఏ క్షణమైన దాడి చేయొచ్చని పాక్ లో ఆందోళన నెలకొంది. దీంతో ఇప్పటికే రెండు క్షిపణులను ప్రయోగించిన పాక్.. బెదిరింపులకు పాల్పడుతోంది. ఈ క్రమంలో మోడీ సర్కార్.. దేశంలో డిఫెన్స్ మాక్ డ్రిల్ చేపట్టేందుకు సిద్ధమైంది. రేపు(మే 7వ తేదీ బుధవారం) దేశవ్యాప్తంగా 259 ప్రదేశాలల్లో యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు కేంద్రం ప్రకటించింది.కశ్మీర్, గుజరాత్, హరియాణా, అస్సాం రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నంలోనూ డ్రిల్స్ జరగనున్నాయి. ప్రధానంగా వైమానిక దాడుల సైరన్లు, బ్లాక్‌అవుట్‌లు వంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు ఎలా స్పందించాలనే దానిపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ మాక్ డ్రిల్‌లో ప్రజలు, బిజెపి నేతలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిస్తూ ఆ పార్టీ సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేసింది. కాగా, 1971 తర్వాత దేశంలో తొలిసారి ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 అక్రమాల కేసులో క్యామ్‌సైన్ డైరెక్టర్ ధాత్రి మధు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీపీఎస్సీ గ్రూప్–1 అక్రమాల కేసులో ధాత్రి మధును పోలీసులు అరెస్టు చేశారు. 'క్యామ్‌సైన్ మీడియా' సంస్థకు అతడు డైరెక్టర్‌గా ఉన్నాడు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డారని అతడిపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో హైదరాబాద్‌లోని అతడి కార్యాలయంలో మధును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విజయవాడకు తరలిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో 'క్యామ్‌సైన్ మీడియా' సంస్థ ప్రతినిధి పేరును ఏ2గా చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా.. కొటేషన్ విధానంలో మూల్యాంకన బాధ్యతలు పొందిన సదరు సంస్థ అవకతవకలకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఈ వ్యవహారంలో విజయవాడలోని సూర్యారావుపేట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌లో సీనియర్ ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు ను ఇప్పటికే ఏ1గా చేర్చిన విషయం తెలిసిందే.

# నదుల అనుసంధానం పోలవరం ప్రాజెక్ట్ తో సాధ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**పోలవరం ప్రాజెక్ట్ పర్యటనలో భాగంగా మంత్రి నిమ్మల రామానాయుడు ఎగువ కాఫర్ డ్యామ్ బలోపేతం చేసేలా నిర్మిస్తున్న బట్రస్ డ్యామ్, గ్యాప్–2 డి వాల్ పనులను పరిశీలించారు. తరువాత ప్యానల్ అఫ్ ఎక్స్పర్ట్స్ టీం ను కలిసారు. పోలవరం ప్రాజెక్ట్ 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం అని నిపుణుల కమిటీకి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. అందుకే ప్రమాణస్వీకారం చేసిన వెంటనే పోలవరం ప్రాజెక్ట్ ను సందర్శించారు. రాష్ట్ర అభివృద్ధి, పోలవరం ప్రాజెక్ట్ పైనే ఆధారపడి ఉంది, అని నిపుణులకు వివరించారు మంత్రి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి ఐతే, గోదావరి జలాలు కరువు ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమ కు తరలించడం సాధ్యం అవుతుంది. ప్రధాని మోదీ, చంద్రబాబు ల లక్ష్యం అయిన నదుల అనుసంధానం పోలవరం ప్రాజెక్ట్ తో సాధ్యం అవుతుంది. ఇప్పటికే గ్యాప్–2 లో డి వాల్ నిర్మాణం పనులు, బట్రస్ డ్యామ్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

# లేడి అఘోరీపై అత్యాచారం కేసు నమోదు?

**హైదరాబాద్ పెన్ పవర్:** లేడి అఘోరీపై అత్యాచారం కేసు నమోదు తెలుగు రాష్ట్రాల్లో లేడి అఘోరీ సంచలన సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం, జైలులో ఉన్న అఘోరీకి మరో బిగ్ షాక్ తగిలింది. తాజాగా అఘోరీపై అత్యాచారం కేసు నమోదైంది. అఘోరీ పూజల పేరుతో కొండగట్టు ఆలయానికి తీసుకెళ్లి తనపై అత్యాచారయత్నం చేసినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే, తన అకౌంట్ నుంచి రూ.3 లక్షలను బలవంతంగా ట్రాన్స్ఫర్ చేసుకుందని, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించినట్లు పేర్కొంది.

## దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్..

**హైదరాబాద్ పెన్ పవర్:** సరిహద్దుల్లో ఏర్పడిన ఉద్రిక్తత పరిస్థితులు, ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేయడానికి రెడీ అవుతున్న సమయంలో.. దేశ ప్రజలందరిలో యుద్ధ సన్నద్ధత ఉండేలా చూసేందుకు సివిల్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఈ సివిల్ మాక్ డ్రిల్ ఏర్పాట్లపై కేంద్ర హోం కార్యదర్శి గోవింద్ మోహన్ మంగళవారం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులతో కీలకమైన సమావేశాన్ని నిర్వహించారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు మరియు UTలు మే 7న సమన్వయంతో కూడిన సివిల్ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసి చేసిదరి. భారతదేశంలోని 244 జిల్లాల్లో ఈ డ్రిల్స్ జరుగుతాయి. వీటిలో చాలా వరకు యుద్ధ సమయ పరిస్థితులతో సహా వివిధ ముప్పులకు గురయ్యే పరిస్థితుల్లో ఎలా బయట పడాలో ప్రాక్టీస్ చేస్తారు. శత్రు దాడులు లేదా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంసిద్ధతను అంచనా వేయడం, మెరుగుపరచడం ఈ సివిల్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం. ఈ మాక్ డ్రిల్ యుద్ధం లాంటి పరిస్థితిని కృత్రిమంగా సృష్టిస్తుంది. సైరన్‌ల మోత, స్థానిక అత్యవసర సేవలు, సమన్వయంతో స్పందించడం వంటివి ఉంటాయి. రతికూల వాతావరణంలో తలెత్తే ఆకస్మిక పరిస్థితులకు దేశాన్ని మరియు దాని పరిపాలనా చట్రాన్ని సిద్ధం చేయడమే ఈ సివిల్ మాక్ డ్రిల్ ఆలోచన. ఈ తరహా మాక్ డ్రిల్ దేశంలో నిర్వహించడం చాలా కాలం తర్వాత ఇదే మొదటి సారి. 1971లో చివరి సారిగా నిర్వహించారు. 1999 కార్గిల్ యుద్ధం సమయంలో కూడా అలాంటి జాతీయ స్థాయి పౌర రక్షణ డ్రిల్స్ నిర్వహించలేదు. ఈ మాక్ డ్రిల్స్ లో ప్రజాసహకారం ముఖ్యం. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు, ఆరోగ్య విభాగాలు, స్థానిక పోలీసులు మరియు జిల్లా పరిపాలనలు అన్నీ ఈ కసరత్తులో పాల్గొంటాయి. బీజేపీ కార్యకర్తలందరూ పాలు పంచుకోవాలని బీజేపీ పిలుపునిచ్చింది. మే 7న సివిల్‌మాక్ డ్రిల్ జరుగుతుంది. ఎయిర్ సైరన్స్ ఉంటాయని పౌరులను భయపడవద్దని కోరుతున్నారు. గ్రామ స్థాయి వరకు ఈ కసరత్తు చేరేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నగరాల్లో సంపూర్ణంగా విద్యుత్ నిలిచిపోతుందని ఇదంతా ప్రాక్టీస్ లో భాగమని చెబుతున్నారు. ఈ సమావేశంలో దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను మూడు కేటగిరీలుగా విభజించారు. ప్రధాని నివాసం, త్రివిధ దళాల హెడ్ క్వార్టర్స్ ఉండడంతో కేటగిరి 1లో దేశ రాజధాని ఢిల్లీ, తారాపూర్ అణు కేంద్రం ఉన్నాయి. కేటగిరి 2లో తెలుగు రాష్ట్రాల్లోని విశాఖపట్నం, హైదరాబాద్‌లు ఉన్నాయి. రేపు మొత్తం 259 చోట్ల మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. కశ్మీర్, గుజరాత్, హిర్యాణా, అస్సాం, రాజస్థాన్, పంజాబ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక చోట్ల డ్రిల్స్‌కు ఏర్పాట్లు చేశారు. మెట్రోలు, రక్షణ సంస్థలు, కీలక ప్రాజెక్టుల రక్షణ పైన రేపు మాక్ డ్రిల్ జరగనుంది. ఈ మాక్ డ్రిల్స్‌లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది. 54 ఏండ్ల తర్వాతదేశంలో సెక్యూరిటీ మాక్‌డ్రిల్స్ నిర్వహణ కొత్తదేమీ కాదు. అదే సంవత్సరం 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసమని భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధం జరిగింది. ఆ సమయంలో పౌరుల భద్రత కోసమని అప్పటి ప్రభుత్వం యుద్ధానికి ముందు సెక్యూరిటీ మాక్ డ్రిల్స్‌ను నిర్వహించింది.

# దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ పార్టీ



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రమని సిఎం రేవంత్ రెడ్డి అనడం సరికాదని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఆత్మస్థైర్యం దెబ్బతినేలా రేవంత్ వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. ఆయన నాంపల్లిలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో మాట్లాడుతూ.. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. రేవంత్ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా యాలని, లేదా నైతిక బాధ్యత వహించి ఉద్యోగుల డిఎ ఇవ్వాలని చెప్పారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని తెలియజేశారు. 2014 లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29 వేల కోట్లు అని తెలిపారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దు అని, ఇప్పటివరకు రేవంత్ సర్కార్ చేసిన అప్పు రూ. లక్షా 30 వేల కోట్లు అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పింఛన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.

# తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కొత్త రాగం తీసుకున్నకవిత




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రజల్ని మోసం చేయడానికి కవిత కొత్త రాగం తీసుకున్నదని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన లో మెడియా సమావేశం లో మాట్లాడుతూ అధికారం పోయాక చాలా పెద్ద మాటలు మాట్లాడుతుంది అధికారంలో ఉండగా గుర్తుకు రాని మాటలు ఇప్పుడు మాట్లాడుతుంది . మీ నాయన సీఎం గా ఉన్నప్పుడు సామాజిక తెలంగాణ గుర్తుకు రాలేదా అధికారం పోయాక ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. ఇప్పటికే తెలంగాణ లో రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో..సామాజిక ప్రజా పరిపాలన కొనసాగుతుంది. . స్వేచ్ఛగా గొంతు విప్పి మాట్లాడే స్వేచ్ఛ కాంగ్రెస్ ఇచ్చింది ఆ స్వేచ్ఛ లోనే నీ గొంతు కూడా మాట్లాడుతుంది . కొత్త కొత్త రాగాలు ఎంచుకుని ..నటించడం కవిత మీ కుటుంబానికి సాధ్యం మీ నాయనది నటన పాలన...కాంగ్రెస్ ది ప్రజా పాలన ఇందిరా పార్క్ లో కూర్చొని మాట్లాడుతున్నారు అంటే అది కాంగ్రెస్ ఇచ్చిన స్వేచ్ఛ నే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే స్వేచ్ఛ కోరుకున్నారు తెలంగాణ ప్రజలు అందుకే కాంగ్రెస్ స్వేచ్ఛ ఇచ్చింది ఇందిరా పార్క్ కాదు...జిల్లాలో కలెక్టర్ కార్యాలయం ముందు కూడా ధర్నా చేసే స్వేచ్ఛ ఇచ్చింది ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ ఇచ్చినం ప్రజా పాలన కోరుకున్నారు.. అదీ ఇచ్చాం సామాజిక తెలంగాణ కోరుకుంది... రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు కుల గణన చేసింది ప్రభుత్వం బి ఆర్ ఎస్ పాలన యాక్టింగ్.. కాంగ్రెస్ పాలన రియాల్టీ లో ఉంది బి ఆర్ ఎస్ పాలనకీ..కాంగ్రెస్ పాలనకు తేడా ఉందికొత్త సిలబస్ తో మోసానికి ప్రణాళిక లెక్క కవిత ప్లాన్ కనపడింది తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ నీ నమ్మే పరిస్థితిలో లేరు సీఎం రేవంత్..పదేళ్లు పరిపాలన ఇస్తారు అని అన్నట్టు ప్రజలు ఇస్తారు కాంగ్రెస్ కార్యకర్తలకు విశ్వాసం ఉందిస్వేచ్ఛ ఉండాలంటే కాంగ్రెస్ ఉండాలి అని అనుకుంటారు బి ఆర్ ఎస్ నీ అధికారంలోకి తెచ్చుకుని బందీ గా ఉండాలని కోరుకోరు కాంగ్రెస్ నీ ప్రజలు నమ్మారు..నమ్ముతూనే ఉంటారు కవిత చెప్పకనే చెప్పింది..పదేళ్లు మా నాయన సామాజిక తెలంగాణ పట్టించుకోలేదు అని ఒప్పుకుందికవిత మనసులో మాటలు ఆమెకు తెలియకుండానే బయటకు వచ్చాయన్నారు.